








- పాపం ప్రజలు **ఇబ్బంది** పడతారని., భూకంపం రాకుండా **ఉంటుందా?**
  '**సత్యం**' అనేది కూడా అలా ప్రకటించబడుతుంది.,
  ఏ ఒక్కని ఆమోదంతోనూ, అభిప్రాయంతోనూ అది **ఆధారపడి** ఉండదు.

- ఇది ఒక **స్వప్నం** అంతే.,
  స్వప్నం అనేది **అబద్ధం** అని తెలిశాక,
  స్వప్నం ఎలా అయినా ఉండనీ... **ఇబ్బందేమీ**?

- ప్రతి నృత్యకారుని జీవితం **తప్పటడుగు** తోనే మొదలవుతుంది.
  ప్రతి గాయకుని జీవితం **అపస్వరం** తోనే మొదలవుతుంది. కాని
  ప్రతి ఆధ్యాత్మిక సాధకుని జీవితం మాత్రం ' **పూర్ణత్వం** ' తోనే మొదలవుతుంది.

- కదలని ఆకాశంలో భూమి **కదలడం** మహిమ కాదా!
  కదిలే భూమిపై మనం **నిశ్చలంగా** ఉండడం మహిమ కాదా!
  ప్రతి **కదలిక** "చైతన్యపు" మహిమే అని కనుగొన్న వాడే '**సిద్ధుడు**'.

- భగవంతుని చేతిలో **పనిముట్టులా** ఉండేవాడు - కర్మ యోగి (ద్వైతం)
  భగవంతుని ఒడిలో **శిశువుగా** ఉండేవాడు - భక్తి యోగి (విశిష్టాద్వైతం)
  భగవంతుడు - జ్ఞాన యోగి (అద్వైతం)